# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 13
ఏప్రిల్ ,2024,పేజీలు 06


## అర్హులైన యువతి,యువకులు, ఓటరు జాబితాలో పేరును నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**అదిలాబాద్ ఎప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్**



18 సంవత్సారాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈ నెల 14వ తేది లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అందుకు తుది గడువు ఈ నెల 14వ తేది వరకు కాగా, ఓటరుగా నమోదు కు ఇంకా రెండు రోజులే సమయం ఉన్నందున అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 1 వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఫారం నంబర్-6 నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు కొత్తగా ఓటర్ నమోదు కొరకు ఇవ్వాల్సిందిగా కోరారు. అంతేకాకుండా ఆన్లైన్ దరఖాస్తు యాప్ లో ఆధార్ కార్డు లేదా ఎస్ ఎస్ సి మార్కు మెమో ఆధారంగా కొత్త ఓటర్ల కొరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తేదీ 13/05/2024 రోజున జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో తప్పకుండా పాల్గొని తమ ఓటును తమ కుటుంబ సభ్యులు ఓటును వినియోగంచుకోవాలని తెలిపారు.నూతన ఓటర్లు గా జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని , ప్రతి ఒక్కరూ భాధ్యతగా, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేయాలని, పోలింగ్ శాతన్ని పెంచాలని కోరారు.ఓటరు జాబితా లో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని , లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## దళిత,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పట్టణంలోని భాగ్యనగర్ లో గల జ్యోతి బాపూలే 197వ జయంతిని మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.భాగ్యనగర్



ఆదిలాబాద్ చౌరస్తాలో గల మహాత్మ జ్యోతిరావు పూలే వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ సంఘం జిల్లా నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అలాగే సాలెగూడా గ్రామంలోని మహాత్మ జ్యోతి రావు పూలే భవన నిర్మాణ ప్రాంగణ స్థలంలో మాలి సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరించి,జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాత్మ జ్యోతిబాపూలే మాలి సంక్షేమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోశే శంకర్ మాలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే విశ్వప్రసాద్ రావు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ మాజీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నికుడే రవీందర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం తిరుపతిలు మాట్లాడుతూ.. తరువాయి 2లో

## తవ్వకాల్లో బయటపడ్డ నాడి గణపతి

**నిర్మల్ ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ శ్రీ రాజ శ్యామల ఆలయ ప్రాంగణంలో భూమి చనువు చేసే క్రమంలో లోపల నుంచి స్వయంభు నాడి గణపతి లభ్యమైనట్లు శివరాజ యోగ కృష్ణస్వామి తెలిపారు. ఉగాది తర్వాత అమ్మవారి వసంత నవరాత్రి ఉత్సవాల్లో చవితి తిథిన నాడు 5అడుగుల నాడిగణపతి లభించడం ఎంతో శుభసూచకమన్నారు. చవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తులో స్థిర ప్రతిష్ఠాపన చేస్తామన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సోన్,12ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పాక్ పట్ల సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఏ ఈ శ్రీనివాస్ తెలిపారు. నెలవారి మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోగల పాక్ పట్ల, లెఫ్ట్ పోచంపాడు, గాంధీనగర్ గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని,ఆ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్.**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి



జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఆవు మృతి

**ముధోల్,ఏప్రిల్12(సూర్య మేజర్ న్యూస్):**

నిర్మల్ జిల్లా తానురు మండల పరిధిలోని బెల్ తరోడ గ్రామంలో శుక్రవారం రోజున గా గ్ లేకర్ బాబు అనే వ్యవసాయదారులకు చెందిన ఆవు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆవుబలైందని, వ్యవసాయదారుడు వాపోయాడు . ఆవు ఖరీదు సుమారు 60000 ఉంటుందని ఆయన అన్నారు. విద్యుత్ స్తంభంపై నున్న జంపర్ వైర్ సపోర్ట్ వైర్ కు తగలడంతో ఆవు మృతి చెందినట్లు విద్యుత్ శాఖ అధికారులు గుర్తించారు. విద్యుత్ లైన్మెన్ దశరథ్ సంఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. ఏది ఏమైనా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవాలు బలవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వ్యవసాయదారిని కుటుంబంలో 60 వేల విలువ గల ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ పై ఎంతైనా ఉంది.



## దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

మొదటి పేజీ తరువాయి

మహాత్మ జ్యోతిబాపూలే సాతార్ జిల్లా పూణే పట్టణంలో బీసీ మాలి కులంలో గోవిందరావు చిమ్నా బాయ్ పూలేకు జన్మించినమహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే. చదువుతున్న కాలంలో మనువాదులతో చదువులో సమానంగా ఎదుగుతున్న



క్రమంలో మనువాదులు ఒక పెళ్లి కార్యక్రమంలో జ్యోతిరావు పూలే శూద్రుడని అవమానించి గెంటి వేయడం జరిగింది.అట్టి అవమాన భారాన్ని భరించలేక మనువాదులపై ఎదురు తిరిగి ఎదురులేని విద్యావంతుడుగా ఎదిగి,తన భార్య సావిత్రిబాయి పూలేకు తానే స్వయంగా చదువు నేర్పి ఈ సమాజంలో ఉన్న దళిత బహుజనులకు మహిళలకు విద్య అనే జ్యోతిని వెలిగించాలని లక్ష్యంతో దాదాపు 40 స్కూలు స్థాపించి, ఆ స్కూళ్లలో అంటరానివారైనా, శూద్రులను ,అతిశూద్రులను చేరదీసి విద్య అనే జ్యోతిని వెలిగించిన మహనీయుడు మాత్మ జ్యోతిరావు పూలే. జ్యోతిరావు పూలే ఆశయం దళిత ,బడుగు బలహీన వర్గాలు విద్య ,ఉద్యోగ ,ఆర్థిక ,రాజకీయపరంగా ఎదగాలని అంతిమంగా అణగారిన వర్గాల రాజ్యాధికారం సాధించాలని లక్ష్యముతో ఉద్యమించినటువంటి మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే.మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ అని సంస్థను స్థాపించి ఎన్నో ఎనలేని సేవలు చేసినటువంటి మహనీయుడు జ్యోతిబాపూలే గులాం గిరి అనే గ్రంధాన్ని రాసి సమాజాన్ని మేలుకొలిపిన ధార్మికుడు మహాత్మా జ్యోతిబాపూలే.మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకై ఈ సమాజంలో ఉన్న అన్ని వర్గాలు దళిత బహుజనులు ఏకమై ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నికుడే రవీందర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం తిరుపతి అదే బాబురావు మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పెరుగు ఆత్మరావ్ గురునులే నారాయణ బొమ్మన బాలేష్ గౌడ్ మోహుర్లే విశ్వనాథ్ సండే సోమయ్య వాడై గౌరయ్య చాపిడి సురేష్ గురునులే ముకుందరావు వివిధ కుల సంఘాల ప్రజాసంఘాల ప్రజా ప్రతినిధులు మాలి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై నుండి పడి బాలుడు మృతి

**కడెం, ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలం నచన్ ఎల్లాపూర్ గ్రామంలో ట్రాక్టర్ పై నుండి కింద పడి ఓ బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం కడెం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఉరే శేఖర్ ఏడవ తరగతి చదువుతున్న బాలుడు మొరం తీసుకు వస్తున్న ట్రాక్టర్ పై వస్తుండగా నడుస్తున్న ట్రాక్టర్ పై నుండి కింద పడడంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. శేఖర్ మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలలుముకున్నాయి.



## విద్వేష రాజకీయాల పార్టీల వలలో పడకండి.

### - రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కోఆర్డినేటర్, ఏఐసీసీ నాయకులు కిరణ్ ముగా బసవ.



**అదిలాబాద్ ఎప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్**

దేశంలో విద్వేష రాజకీయాలతో మతం పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్న పార్టీ వలలో పడద్దని భారత దేశ నిర్మాణం కోసం, భారత జాతీయ సమైక్య కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కోఆర్డినేటర్, ఏఐసీసీ నాయకులు కిరణ్ ముగా బసవ. ఆదరించాలని పిలుపునిచ్చారు.ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు ఆడే గజేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐసిసి నాయకులు కిరణ్ ముగాబసగా మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం తరువాత మానవ సంబంధాలు, పరిశ్రమల నిర్మాణం, నూతన ఆవిష్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ఇక్కడి వరకు తీసుకువస్తే 10 సంవత్సరాలలో దేశాన్ని తిరిగి భారతీయ జనతా పార్టీ వెనక్కి తీసుకుపోతుందని ప్రజల సంపదను కొంతమంది దగ్గరికి కేంద్రీకృతం చేసి కార్పొరేట్ల సేవలో తరిస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.భారతదేశ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా దేశంలో శాంతి సౌభ్రాతృత్వం సోదర భావం తగ్గిస్తూ పరమత పీడనను పెంచి పోషిస్తూ, విద్వేష రాజకీయాలను ప్రజల్లో మెదల్లోకి చొప్పిస్తున్నాయని, రిజర్వేషన్లు తొలగించి, ఒకే దేశం ఒకే చట్టం పేరుమీద ఆదివాసి గిరిజనుల అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్న భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐకమత్యంగా ఉండి భారత రాజ్యాంగ రక్షణ నడుం బిగించాలని కలిసివచ్చే శక్తులతో కలిసి దేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, బోత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, తలమడుగు మండల జడ్పిటిసి సభ్యులు గోక గణేష్ రెడ్డి,ఎంపీపీ లక్ష్మీ రాజేశ్వర్, అదిలాబాద్ పార్లమెంట్ నాయకులు ఆత్రం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమరం కోటేశ్వర్, ఇచ్చోడా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మంచి కంట్ల ఆశమ్మ, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముస్తఫా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి,పలు మండలాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలలో ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీని రద్దు చేయాలి

**కాగజ్ నగర్, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు గతంలో వారానికి రెండు రోజులు రాత్రి సమయంలో పర్యవేక్షణ బాధ్యతలు (నైట్ డ్యూటీ) గా ఇస్తున్నారని, ప్రస్తుతం వారానికి నాలుగు రోజులు చొప్పున నైట్ డ్యూటీ నిర్వహించాలని సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి ఆదేశాల జారి చేశారని ఈ విధానం విద్యార్థులకు బోధనపై నష్టం కలిగించే చర్యలుగా భావిస్తున్నామని పీఆర్ టీయు ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు ఏటూకూరి శ్రీనివాస్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలంటే ఉపాధ్యాయులకు రాత్రిపూట డ్యూటీలు పెంచడం కాదు. వారికి మానసిక విద్యావేత్తలతో ప్రత్యేకమైన తరగతులు నిర్వహించాలని సహా పాఠ్యాంశాలు అయిన సంగీతం ,ఆటలు ,ఫీల్డ్ ట్రిప్పులను, సాంస్కృతిక కార్యక్రమం లు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు రాత్రిపూట డ్యూటీలను మినహాయించాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరిక

**కాగజ్ నగర్, ఏప్రిల్12, సూర్యమేజర్న్యూస్:**

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం చేడ్వాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చౌదరి సత్తయ్య, చింతపుడి సత్తయ్యలు బిఆర్ఎస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జంగం శంకర్, పోషన్న, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శాంతిఖని గనిలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో శాంతిఖని గని ఆవరణలో నేడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ ఉద్యోగుల అసోసియేషన్ శాంతిఖని ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలోనే మొట్టమొదటి సారిగా శాంతిఖని గనిలో పూలే విగ్రహావిష్కరణ చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ అసోసియేషన్ సలహాదారు చిలుక శ్రీనివాస్, ఆర్ జి రీజియన్ బీసీ సంఘం అధ్యక్షుడు డా.మధుకుమార్, మందమర్రి ఏరియా బీసీ అధ్యక్షుడు ఆర్ విజయప్రసాద్, శాంతిఖని గౌరవ అధ్యక్షుడు పి.రాజు, అధ్యక్షుడు బీ.వెంకటేష్, ఉపాధ్యక్షుడు డి.రమేష్, కోశాధికారి కె.రమేష్, మందమర్రి సి ఎం ఓ ఏ ఐ ఉపాధ్యక్షుడు డి.నాగవర్ధన్, శాంతిఖని ఎస్సీ ఎస్టీ నాయకులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం తాంశ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాలు రెండవ రోజు శుక్రవారం ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మండల స్థాపిత దేవత నిత్య పూజలు, నూతన విగ్రహాలను పుష్ప, ఫలాదివాసం చేపట్టారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. శనివారం రోజు విగ్రహ ప్రతిష్టాపన ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.



## ఆర్ఎంపి వైద్యులకు తక్షణమే శిక్షణను అందించాలి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రథమ చికిత్సలు
- అధ్యక్ష కార్యదర్శులు మోహన్,సాగర్



**ముధోల్,ఏప్రిల్12,సూర్యమేజర్ న్యూస్:**
ప్రభుత్వం సూచించిన నిబంధనలు ప్రకారమే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి పిఎంపి వైద్యులు ప్రథమ చికిత్సలు కొనసాగించాలని భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ తెలిపారు, శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్య రక్షణకై ఆర్ఎంపీలు పీఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీల సంక్షేమం కోసం తక్షణమే శిక్షణ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ఎంపీల శిక్షణ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు వైద్య ఆరోగ్యశాఖ సూచనలను నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా ఆర్ఎంపి వైద్యులు ఆరోగ్య రక్షణకై ఎంతో శ్రమ పడుతున్నారని అన్నారు, ఆర్ఎంపి పిఎంపీలు అర్హత లేకున్నా తెలిసి తెలియని వైద్య చికిత్సలు అందించినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు, కేవలం ప్రథమ చికిత్సలను మాత్రమే నిర్వహించాలని ఈసందర్భంగా సూచించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణ చేస్తున్నటువంటి గ్రామీణ వైద్యులను సంక్షేమ పథకాలలో భాగస్వాములు చేస్తూ, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు శిక్షణను అందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముధోల్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు చాతరాజుల దుర్గాప్రసాద్, సీనియర్ ఆర్ఎంపి వైద్యులు గంగాధర్ చందనే,సాయిబాబా సిద్దిక్,సాయినాథ్ షకీల్, గంగాధర్ టోకలి,శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామున్ని మొక్కుతాం బిజెపిని తొక్కుతాం

... బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న.... రేవంత్ రెడ్డి పెద్ద జూట ... సెక్యులర్ పార్టీలో నుంచి వెళ్లిన వ్యక్తికి టికెట్ ఇచ్చారు ... ఆయన ఇప్పుడు హిందువా మనమంతా హిందువులం కాదా ... మతాలపై రాజకీయాలు చేసే పార్టీ బిజెపి .... సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ యువకులు చురుగ్గా ఉండాలని ... సోషల్ మీడియాలోనే మన ప్రచారాన్ని జోరుగా చెయ్యాలి... బిఆర్ఎస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచాలి




**తలమడుగు,12ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్క నెల కష్టపడితే పువ్వుల్లో పెట్టుకొని ఐదు సంవత్సరాలు చూసుకుంటామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తలమడుగు తాంసి మరియు బీంపూర్ 3 మండలాల నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు లు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తల్లో కొత్త జోషిని నింపారు. ముందుగా వారిని గ్రామస్తులు నాయకులు ఘనంగా స్వాగతం పలికి రుయ్యాడి హన్సేన్ హుస్సేన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సమావేశంలో హాజరై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా ఉంటూ మన రాష్ట్రాన్ని తెచ్చిన బాపు కేసీఆర్ నియమించిన అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీని నియమించి అందరూ కలిసికట్టుగా పనిచేసే మన నాయకుల్ని గెలిపించుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో ఉండి అధికారం పోయాక పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకులని గ్రామాల్లో ఎవరు నమ్మద్దు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ సుఖాలతో వచ్చిన తెలంగాణ కాదు మనది జూటా మాటలు మాట్లాడుతున్న ప్రస్తుతం ఉన్న సీఎం తెచ్చిన తెలంగాణ కాదు మనది సంవత్సరాల సంవత్సరాలు కష్టపడి కేసిఆర్ తన ప్రాణాన్నే పణంగా పెట్టి తెచ్చిన తెలంగాణ దీనికి ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ఈ తెలంగాణలో అభివృద్ధి జరగాలన్న గ్రామాలు పచ్చగా ఉండాలన్న బిఆర్ఎస్కే ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలోనే అత్యధిక కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ మన బిఆర్ఎస్ పార్టీ మనం గర్వపడాలి ఇలాంటి పార్టీలో మనం ఉన్నందుకు పేదవాళ్ళ నుంచి రైతుల వరకు అనేక పథకాలు తీసుకొచ్చి ఈరోజు ఆర్థికంగా లాభం చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అలాంటి పార్టీకి మనం ఎప్పుడు తోడుగా ఉండాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న మాట్లాడుతూ మొన్న ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పెద్ద జూటాని మనకు తెలిసిపోతుంది చెప్పిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకుండా మాటలే తప్ప చేతల్లో చేయలేదని ఇప్పుడు వాళ్ళ మాటలు నమ్మడానికి ఎవరూ లేరని అన్నారు. రామున్ని మొక్కుతాం బిజెపిని తొక్కుతాం. రాముడు అందరికీ దేవుడే ఒకే పార్టీకి దేవుడు కాదు. ఇన్ని రోజులు సెక్యులర్ పార్టీలో ఉన్న వ్యక్తికి ఈరోజు పార్టీలోకి వెళ్లిన వ్యక్తికి బీజేపీ టికెట్ ఇస్తే వారు ఇప్పుడు హిందూ అవుతారా మనమంతా హిందువులం కాదా మతాలపై రాజకీయాలు చేయడమే బిజెపికి వస్తుంది తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అలాంటి పార్టీని ఎప్పుడు నమ్మదని ఇన్ని రోజులు బీజేపీ పార్టీ ఎంపీ ఏ ఉండే అదిలాబాద్ కు ఏం చేసింది లేదని గత కొన్ని రోజుల కిందట వచ్చిన దేశ ప్రధానమంత్రి మోడీ కూడా ఏదో అదిలాబాదుకు అభివృద్ధికి కృషి చేస్తారనుకున్నంగానే ఏ ఒక్క మాట మాట్లాడకుండా వెళ్లిపోవడం చూస్తుంటే అదిలాబాద్ ప్రజలని మోసం చేస్తున్నారని అర్థమవుతుంది ఆ పార్టీకి ఎవరు ఓటు వేయద్దు ఎన్నో పథకాలు ఎన్నో సేవా కార్యక్రమాలు ఎంతో ప్రకృతిని పెంచి ప్రతి గ్రామంలో పారిశుద్ధంగా ఉందంటే అది మన కేసీఆర్ ప్రభుత్వం వల్లే అయిందని ఈరోజు అదే అభ్యర్థికి మన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్ బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ నాయకులు కేదారేశ్వర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఓయూ జేఏసీ అధ్యక్షులు దత్తాత్రేయ ప్రకాష్ గంగాధర్ అభిరాం రెడ్డి రమకాంత్ సుదర్శన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి ప్రవీణ్ రవికాంత్ యాదవ్ ఆయా మండలాల కన్వీనర్లు జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే భొజ్జు పటేల్
- ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



**ఇంద్రవెల్లి,12ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆత్రం సుగుణక్కను పార్లమెంట్కి పంపాలని ఖానాపూర్ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాంగ్రె ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా, మండల నాయకులు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించి పార్టీ కండువా వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఎంపీ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అభివృద్ధి విషయంలో సొంత తమ్ముడు తప్పు చేసిన క్షమించే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపెడతానన్నారు. కార్యకర్తలు సైనికుల కష్టపడి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. సమావేశంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సెడ్మకి ఆనందరావు, మండల అధ్యక్షులు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు జహీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మసూద్, మాజీ సర్పంచ్ మెస్రం నాగ్ నాథ్, కాంగ్రెస్ నాయకులు కనక తుల్సిరం, జితేందర్, నాగోరావ్ మడవి లచ్చు, ఆరిఫ్ బెగ్,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్

**భైంసా,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని వేదం తపోవన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించటువంటి ప్రకృతి వనంలో తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మతనంలోని కమ్మదనానికి ఎంత ఇచ్చినా రుణం తీర్చుకునే పరిస్థితి ఉండదని అన్నారు.తల్లిదండ్రుల పాదపూజతో వారి సేవలో తరించి వారిని గౌరవించాలన్న సంకల్పంతో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 13 ఏప్రిల్ 2024

# దేశంలో 20 కోట్ల మంది నిరుద్యోగులను మోసం చేసిన బిజెపి ప్రభుత్వం

**- బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే. - పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుంది - బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

ఏడాదికి దేశంలో 2 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి దేశంలో అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాలలో 20 కోట్ల మంది నిరుద్యోగులకు తీరని మోసం చేశారని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్పీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశాన్ని 10 సంవత్సరాల పాటు పాలించిన మోతోన్మాద బిజెపి పార్టీ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడమే కాకుండా ఎల్ఐసి లాంటి సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకునేందుకు ప్రయత్నిస్తుందని మంత్రి ఆరో పించారు. సింగరేణి లాంటి బొగ్గు గనులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని మంత్రి విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని దోచుకుంటుంటే పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని



,రాష్ట్ర ఖజానాను లూటీ చేసిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలకు నిరుద్యోగ యువతకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగిస్తామని చెప్పి పదేళ్ల కాలంలో 20 కోట్ల మంది నిరుద్యోగులను 144 కోట్ల మంది ప్రజలను ప్రధాని నరేంద్ర మోడీ మోసగించారని మంత్రి విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ లు రెండు ఒక్కటేనని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు పోరాడే కాంగ్రెస్ పార్టీ కావాలో దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకునే బిజెపి కావాలో ప్రజలు ఆలోచించాలని మంత్రి పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజక వర్గ ప్రజలు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ కేంద్రమంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి మనవడు పారిశ్రామికవేత్త గడ్డం వంశీకృష్ణ కు ఓట్లు వేసి గెలిపించాలని, అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమబద్ధులై కష్టపడి పని చేయాలని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కి భారీ మెజార్టీ తీసుకువచ్చేందుకు అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి అత్యధిక ఎంపి స్థానాలు గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి ప్రకటించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఇక్కడ మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసే దిశగా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో బెల్లంపల్లి పట్టణంలో మరియు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడగానే ఇప్పటికే బెల్లంపల్లి నియోజకవర్గంలో రూ,,50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. తదుపరి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ నాకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించడం ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడిగా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో అన్ని సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదల చేసేందుకు కృషి చేస్తానని, బెల్లంపల్లి పట్టణంలో గల పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయిస్తానని గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజు ఠాకూర్ లు మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. పూర్వకాలం నుంచి మాజీ కేంద్రమంత్రి దివంగత వెంకటస్వామి నాయకత్వంలో కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యేలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసి సింగరేణి కార్మికులకు చేసిందేమీ లేదని అన్నారు. కొప్పుల ఈశ్వర్ రాజకీయాల్లోకి రాకముందు ఆయన సంపద ఎంతనో, నేడు ఎంతనో బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ బి వెంకట్రావు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మత్తమారి సూరిబాబు, ముచ్చర్ల మల్లయ్య, కార్మూరి రామ్ చందర్, మాధవరపు నర్సింగరావు, రుద్రపట్ల సంతోష్ ,మునిమంద రమేష్, నాతరి స్వామి, బండి ప్రభాకర్ యాదవ్, కంకణాల పద్మా రెడ్డి, చొప్పదండి దుర్గ భవాని, గట్టు మురళీధర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సూరం సంగీత, కెమిశెట్టి సరిత, రాము నాయక్, కొమ్ముల సురేష్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు సైతం నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు ..జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

ఆసిఫాబాద్ ప్రతినిధి 12 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్ : జిల్లాలోని మారుమూల గ్రామాలకు సైతం నిరంతర త్రాగునీటి సరఫరాకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో దినపత్రికలలో వచ్చిన వార్త కథనాలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని జైనూర్ మండలం జంగాం గ్రామపంచాయతీలో 614 ఆవాసాలు, 2 వేల 398 మంది జనాభా ఉండగా, గ్రామపంచాయతీ పరిధిలోని సడక్ గూడ గ్రామంలో 113 ఆవాసాలు, 576 మంది జనాభా ఉన్నారని తెలిపారు. జంగామ్ గ్రామపంచాయతీలో ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు 10 చేతిపంపులు, 7 మోటార్ తో కూడిన బోర్ వెల్స్, 4 మోటార్ తో కూడిన బహిరంగ బావులు, 1 మోటారు లేని బహిరంగ బావి, మిషన్ భగీరథ పథకంలో 40 కె. ఎల్. ఓ. హెచ్. ఎస్. ఆర్. 3, 20 కె. ఎల్. 5, 10 కె. ఎల్. 1, 20 కె.ఎల్. జి. ఎల్. ఆర్., ఆర్. ఓ. ప్లాంట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలో సంబంధిత అధికారుల సమన్వయంతో ఇంటింటికి తిరుగుతూ సంబంధిత త్రాగునీటి సరఫరా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క ని గెలిపించాలి

**- షబ్బీర్ పాషా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ అబ్జర్వర్**

**కడం,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

కడం మండల కేంద్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు అతి తక్కువ కాలం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అలాగే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలన్నారు.మైనార్టీ వర్గన్నీ చైతన్య పరిచి



కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకునేల అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం షబ్బీర్ పాషా ను కడం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అబ్జర్వర్ షబ్బీర్ పాషా అబ్జర్వర్ టీం సభ్యులు సలీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్,పట్టణ అధ్యక్షులు వాజిద్ ఖాన్,మైనార్టీ మండల అధ్యక్షులు బబ్లూ,వసిఉద్దీన్,ఆయాజ్,మక్బుల్ ఖాన్,మిర్జాబేగ్,షేర్ఫోద్దీన్,జావిద్, అత్తు,ఆఫ్రిది,సల్మాన్,ధర్మయ్య,ముస్కురాజు,రాజేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు 50 సంవత్సరాల దృష్ట్యా జైళ్ల ఉన్నతీకరణ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

సుప్రీం కోర్టు సూచనల మేరకు రాబోవు 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని జైళ్లను ఉన్నతీకరించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో కమిటీ సభ్యులతో 2వ రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న జైళ్లను విస్తరించడం, ఉన్నతీకరించడం కోసం జరుగుతుందని, మోడల్ ప్రిసన్ మాన్యువల్ ప్రకారం కావలసిన సౌకర్యాలను కల్పించే కమిటీ సభ్యులకు నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ఆదిలాబాద్ (2 సంవత్సరాలు పైబడినవారు) జైలుకు పంపించడం వలన వారి కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ వెళ్లడానికి చాలా దూర భారం అవుతున్నందున, జిల్లాలోని సౌకర్యాల కల్పన కోసం 2016 మాడ్యూల్ ప్రకారం నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జె. అనంతలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, అదనపు ఎస్. పి. ఆర్. ప్రభాకర్ రావు, ప్రత్యేక ఉపకారాగారం సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయం

### -డి సి సి అధ్యక్షులు శ్రీహరి రావు



**సోన్, ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం కాయం అని సీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. శుక్రవారం సోన్ మండలం లోని సంగంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ మారి విలాస్ తో పాటు సంఘం పేట్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు గజ్జల బోజన్న ,జొర్రిగ లింగయ్య ,లక్ష్మణ్,ముత్యం తో పాటు 100 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీహరి రావు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, ఎంపీ అభ్యర్థి సుగుణ బారి మెజారిటీ తో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఎంపీ అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సోన్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్ ,మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సింహరెడ్డి ,గంజాల్ మాజీ సర్పంచ్ మొహినోద్దీన్ ,సోన్ మాజీ సర్పంచ్ సముందర్పల్లి సాయన్న ,అంబేకర్ ప్రసాద్ ,రాజేశ్వర్,కిషన్ రెడ్డి, అజార్,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పట్టణంలో బిజేపి పార్టీకి చెందినా బిసి సెల్, ఎస్సి సెల్ అధ్యక్షులు వీరమల్ల రాజయ్య(పాల రాజు) బంగారు ప్రసాద్ ,రెల్లి కులస్తులు , పాడి రైతు సంఘం నాయకులు సుమారు 300 మంది చెన్నూర్ శాసన సభ్యులు డా: వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు, వీరితో పాటు పాడి రైతులు పెంట రమేష్ ,అంకతి రాయమల్లు, ఇందురి శంకర్, సృజన్ కుమార్, లక్ష్మణ్ అశోక్, నారాయణ , రేల్లి సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు అప్పారావు , గుడుపు సింహాచలం ,భూపతి అప్పల రాజు,మీసాల నర్సింహులు , గుడుపు గురుమూర్తి , నిలపు వెంకటేష్ , మహిళలు ఈశ్వరమ్మ , బంగారమ్మ ,అర్చన ,పద్మ,మాజీ వర్డ్ సభ్యులు జోగుల వెంకటేశ్వర్లు తదితర నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య , జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఎర్రం సాగర్ రెడ్డి ,మైనార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ లాదెన్ ,యూత్ పట్టణ అధ్యక్షులు మోకనపల్లి రామకృష్ణా, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్ , గోపతి భానేష్ , ఉప్పులపు సురేష్ ,పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు ,బత్తుల వేణు,గండి కుమార్, మహిళ నాయకురాలు దీపా, కమల, తదితరులు పాల్గొన్నారు.



## రచ్చ కోట ఆలయాన్ని సందర్శించిన ఎంపి అభ్యర్థి సుగుణ



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మామడ మండలం రచ్చకోట గ్రామంలో గల పోచమ్మ ఆలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎంపీ ఆత్రం సుగుణ సందర్శించారు.ఈ సందర్భంగా పంద్రం జాలింషా మహారాజ్ అధ్వర్యంలో అడలి పోచమ్మ ఆలయని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను ఓర్వలేక పోతున్నారు'




**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ను గెలిపించిన మెజారిటీతోనే పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ శ్రేణులను కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి. బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బురద చల్లాలని చూస్తున్నాయని విమర్శించారు. గడ్డం వంశీ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాను,బెల్లంపల్లి నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రైవేటు సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రుల సహకారంతో తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఆసిఫాబాద్ ఆర్టిసి డిపో బస్ స్టేషన్ ఎంక్వైరి ఫోన్ నెంబర్ నీ సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రయాణికులు ఆర్టిసి ఫోన్ నెంబర్ నీ సద్వినియోగం చేసుకోవాలి ఆర్టిసి డిఎం విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు,ప్రయాణికులు ఆర్టిసి బస్ ల సమాచారం కోసం 7382840731 నెంబర్ ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు,దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## జొన్న పంటపై రైతులు జాగ్రత్తలు చేపట్టాలి

### - ఏఏవో రాజ్ కుమార్

**పెంబి,ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్:**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా జొన్న, నువ్వుల పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని అంకెన, రాయదారి, పోచంపల్లి గ్రామాల పరిధిలోని వివిధ పంటల స్థితిగతులను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ప్రస్తుతం మొక్క జొన్న పంటలు గింజ గట్టిపడే దశ నుండి కోత దశలో ఉందని, ఆల్రెడీ పంట కోసుకున్న వారు నూర్పిడి చేసిన ధాన్యం అకాల వర్షాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల



వర్షాల కారణంగా గాలిలో పెరిగిన తేమ శాతం వల్ల జొన్న పంటలో గింజ బూజు తెగులు, కాటుక తెగులు, బంక కారుడు తెగుళ్లు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉన్నందున జొన్న కంకులు లేతగా ఉన్న రైతులు లీటరు నీటికి 2 గ్రాముల మాంకోజెబ్ (లేదా) 1 మి.లీ ప్రాపికొనజోలుఅనే మందు కలిపి ముందు జాగ్రత్తగా పిచికారీ చేసుకోవడం వల్ల వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. గింజ బూజు తెగులు ఉధ్రుతి ఎక్కువగా ఉన్న దశలో కంకులను చేను నుండి వేరు చేసి వేడి నీటిలో ఉడకబెట్టడం ద్వారా బూజు పక్క చేనులకు వ్యాపించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్, చిన్ను పటేల్, భిక్కు, గణేష్, ఇందల్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీకి మద్దతుగా బిజెపిలో చేరిన మహిళలు

### - బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలిగా మాల్యాల పార్వతీ

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్,**

బిజేపి పార్టీ సిద్ధాంతాలు నచ్చి, నరేంద్రమోదీని మూడో సారి ప్రధాన మంత్రిగా చూడాలనే సంకల్పంతో మందమర్రి పట్టణానికి చెందిన పలువురు మహిళలు శుక్రవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో భాజపా జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవిల ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన మహిళలకు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బిజెపి పార్టీ మందమర్రి పట్టణ మహిళా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన మాల్యాల పార్వతీని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కండువ కప్పుకున్న వారిలో దూట పుష్పలత, భీమనవేని రాజేశ్వరి, మార్త రమణి రావు, నక్క కావ్య, జ్యోతి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో భాజపా మందమర్రి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, ఉపాధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి

**నిర్మల్ ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**



కరీంనగర్ లో జరిగే ఈ నెల 14న పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలని జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గుమ్ముల అశోక్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 14న ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందని తెలిపారు. కావున జిల్లాలోని మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కుల మతాలకు అతీతంగా హనుమాన్ భక్తులకు భోజనం ఏర్పాటు చేసిన ముస్లిం నాయకుడు



**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్,**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తి లో కండె సుమన్ స్వామి ఇంట్లో జరిగిన హనుమాన్ దీక్షకు కులాల కత్తితంగా కులాలుగా మనం వేరైనా మనుషులుగా మనమందరం ఒకటే అని చాటి చెప్పి హనుమాన్ భక్తులతో దీక్షలో పాల్గొని వారికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఐనా గౌస్ ఏ ఆజం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఖాద్రి, కోశాధికారి షేక్ సాబీర్ మరియు రఫీ హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యములో
## రోడ్డు భద్రత పై అవగాహణ సదస్సు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యములో శుక్రవారం లక్ష్మణచంద మండల్ కనకాపూర్ బస్టాండ్లో రోడ్డు భద్రత పై అవగాహణ సదస్సు ఏర్పాటు చేశారు.బైక్ పై వెళ్తున్న వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి బైక్ నడపాలని మీ కుటుంబం మీ పై ఆధారపడి ఉందని, కార్లు నడిపేవారు క్రమంగా సీటు బెల్టు ధరించి రహదారుల సూచనలు సలహాలు పాటించాలని ఆర్టీసీ సిబ్బంది ఎల్. నర్సయ్య,డి.గంగన్న కోరారు.ఆర్టీసీ ప్రతి బస్సులో జి.పి.ఎస్.సిస్టమ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరు మీ ఆన్ రైడ్ ఫోన్ లో ఆర్టీసీ గమ్యం ఆప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్,సూపర్ లగ్జేరి,రాజధాని,లహరి ఏ బస్సు అయినా కాని మీరు ఎక్క వలసిన బస్సు ఎప్పుడు వస్తుంది,ఎక్కడి వరకు వచ్చింది గమ్యం ఆప్ ద్వారా తెలుసుకోవచ్చుని,మీ కుటుంబ సభ్యులను మీరు బస్సు ఎక్కిస్తే గమ్యం చేరుకున్నారా లేదా ఈ ఆప్ ద్వారా తెలుసుకోవచ్చుని సూచించారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి.ఆర్టీసీ ఆదరించండి అని అవగాహనా కలిపించారు.




## సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో పలు అంశాలపై కుదిరిన ఒప్పందం

**- పదవి విరమణ రోజునే సిపిఆర్ఎంఎస్ కార్డు ఇచ్చేందుకు అంగీకారం**

**మందమర్రి టౌన్,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్,**

సింగరేణి ఉద్యోగులకు పదవి విరమణ పొందిన రోజునే సిపిఆర్ఎంఎస్ కార్డు ఇవ్వాలని సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో సింగరేణి యాజమాన్యాన్ని కోరగా, అందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెంలో గురువారం నిర్వహించిన సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈట్టి సమావేశంలో యాజమాన్యం వైపు నుండి డైరెక్టర్ పా ఎన్వికె శ్రీనివాస్, వెల్ఫేర్ జనరల్ మేనేజర్ కే బసవయ్య, పర్సనల్, అకౌంట్ అధికారులు, సీఎంఓ వైద్యులు, ఇతర శాఖల సిబ్బంది హాజరుకాగా, ఏఐటీయూసీ నుండి యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొన్నారని, ఇట్టి సమావేశంలో చర్చించిన వివరాలను వెల్లడించారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. క్యాన్సర్, కిడ్నీ లాంటి మొండి జబ్బుల విషయంలో గతంలో కేటాయించిన 8లక్షల రూపాయలు అయిపోయిన పక్షంలో, మిగతా డబ్బులను ట్రస్ట్ భరిస్తుందని యాజమాన్యానికి ప్రతినిధులు తెలుపగా, యూనియన్ ప్రతినిధులు 8లక్షల రూపాయల నుండి కాకుండా మొత్తం ఖర్చు ట్రస్టే భరించాలని డిమాండ్ చేయగా, అందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా 2018 నుండి ఇప్పటివరకు మొండి జబ్బుల విషయంలో 8 లక్షల రూపాయలు ఖర్చు చేసిన వారికి, తిరిగి వారి ఖాతాలో డబ్బులు జమ చేసేందుకు ఒప్పందం జరిగిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 5వేల మంది పదవి విరమణ పొందిన కార్మికులు వారి లైఫ్ సర్టిఫికెట్ జత పర్చలేదని, వారి పేర్లు ఏరియాల వారిగా తెలియజేయబడుతుందని, వారు వెంటనే ఫోన్ నెంబర్లు సహా జతపరచాలని సూచించారు. చాలామంది రిటైర్డ్ కార్మికులు బిపి, షుగర్ జబ్బులకు నెలవారి మందులు సింగరేణి వ్యాప్తంగా ఏ ప్రాంతంలో నివసిస్తే అదే ఏరియాలోని ఆసుపత్రులలో మందులు ఇవ్వాలని, చాలామంది రిటైర్డ్ ఉద్యోగులు హైదరాబాద్ లో నివసిస్తున్నారని వారికి హైదరాబాద్ లోనే మందులు ఇవ్వాలని కోరగా ఈ సమస్యపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం ప్రతినిధులు తెలిపారన్నారు. రిటైర్డ్ కార్మికులు ఏదైనా జబ్బు వస్తే సింగరేణి ఆసుపత్రికి వెళ్లి అడ్మిట్ అవుతే 40శాతం డబ్బులను సిపిఆర్ఎంఎస్ ఫండ్ నుండి రికవరీ చెయ్యకూడదని కోరామని, అందుకు కోలిండియాలో ఏ విధంగా ఐతే అమలు చేస్తున్నారో తెలుసుకొని, అదే విధంగా అమలు చేస్తామని తెలియజేశారన్నారు. సిపిఆర్ఎంఎస్ కార్డులో ఎంత బ్యాలన్స్ ఉందో మెసేజ్ ల ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ రుణాలపై యాజమాన్యాన్ని ప్రశ్నించగా, ఈ విషయంపై అధికారులు కోలిండియాకి వెళ్లడం జరిగిందని, వారు వచ్చిన వెంటనే విది విధానాలు వెల్లడిస్తారని, దానిని బట్టి అమలు చేస్తామని వివరించారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరం సిఎంపిఎఫ్ చిట్టిలు కార్మికులకు ఇవ్వాలని కోరగా, 2022-23 సంవత్సరం చిట్టీలు తయారుగా ఉన్నాయని, 2023-24 చిట్టీలు త్వరలో ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, యూనియన్ కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.




## మద్యానికి బానిసై నిత్యం వేధిస్తున్న తండ్రిని చంపిన తనయుడి అరెస్ట్



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ అల్లురి సీతరామరాజునగర్ చెందిన మృతుడు విశ్రాంతి సింగరేణి కార్మికుడు బామండ్లపెల్లి రాయమల్లు (56) ను హత్య చేసిన తనయుడు బామండ్లపెల్లి రాకేష్ (38) అత్య నేరం కింద స్థానిక అంగడి బజార్, రామకృష్ణాపూర్ వద్ద పట్టుకుని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జి. రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాయమల్లు కు ఇద్దరు భార్యలు, పెద్ద భార్య మొన్దమ్మ తన ముగ్గురు పిల్లలతో గుడిపెట నందు ఉంటుంది, చిన్న భార్య రాజేశ్వరి వాళ్లకు కొడుకు రాకేష్, రాకేష్ భార్య అంజలితో కలిసి మృత్తుడు అల్లురిసీతరామరాజునగర్, రామకృష్ణాపూర్లో ఉంటున్నాడు, మృతుడు మద్యానికి బానిసై ఎప్పుడు ఇంట్లో వాళ్ళతో గొడవ పడుతూ ఉండేవాడు, ఈ గొడవల కారణంగానే పెద్ద భార్య మృతునికి దూరంగా ఉంటుంది అలాగే కొడుకు రాకేష్ కోడలు అంజలితో గొడవపడేవాడు ఈ గొడవల వలన రాకేష్ కు కోపం వచ్చేది ఎప్పుడో ఒకసారి తన నాన్నను చంపాలని నిర్ణయించుకొని సమయం కోసం ఎదురు చూస్తూ ఉండగా, రాకేష్ యొక్క సెల్ ఫోన్ పోయినందున మృతుని యొక్క సెల్ ఫోన్ వాడుతున్నాడు ఇదే క్రమంలో గురువారం రాత్రి అందాజ రాత్రి మృతుడు రాయమల్లు తన కొడుకు రాకేష్ తో నా ఫోన్ నాకు ఇవ్వు అని రాకేష్ తో గొడవ పడి, రాకేష్ ని కొట్టడం వల్ల రాకేష్ కి కోపం వచ్చి రోకలి దుడ్డుతో మృతుడిని తల పైన బలంగ కొట్టగా రాయమల్లు తల పగిలింది, రాకేష్ అక్కడి నుండి పారిపోయాడు, మృతుడిని అతని భార్య రాజేశ్వరి ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయిస్తుండగా రాయమల్లు రాత్రి 10.30 గంటలకు మృతి చెందినాడు. నేరస్తుడు రాకేష్,మృతుడు రాయమల్లుని కొట్టి చంపటానికి వాడిన రోకలి దుడ్డును, రక్తం అంటిన రాకేశ్ బట్టలను రాకేష్ వద్ద నుండి స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలియజేశారు, ఈ కేసుని మంచిర్యాల్ డి.ఎస్.పి అశోక్ కుమార్ సూచనలతో,బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ఆధ్వర్యంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణపూర్ ఎస్సై జి.రాజశేఖర్, ఇతర ఇబ్బందితో కలిసి నేరస్థున్ని 24 గంటల్లోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలియజేశారు.

## విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన

**నిర్మల్ ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలు అన్యాయాల పట్ల తగు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మొబైల్ ఫోన్లను అవసరానికి మాత్రమే వినియోగించాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే షీ టీం లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ఇందులో పోలీస్ సిబ్బంది రమాదేవి, రాధిక, పాల్గొన్నారు.

